
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...
ఎన్టీఆర్ కృష్ణా
బుధవారం 10 డిసెంబర్ 2025

# దీక్షల విరమణకు పటిష్ఠ ఏర్పాట్లు



- 11 నుండి భవానీ దీక్షల విరమణకు తరలిరానున్న లక్షలమంది భక్తులు
- 11 నుండి విఐపి, వివిఐపి దర్శనలు రద్దు
- భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నాం
- రాష్ట్ర హోం మినిస్టర్ వి.అనిత

**ఇంద్రకీలాద్రి/విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ది.11.12.2025 నుండి ప్రారంభమయ్యే భవాని దీక్షల విరమణ కార్యక్రమం ది.15.12.2025న జరిగే మహా పూర్ణాహుతి కార్యక్రమంతో ముగుస్తుంది. ఈ సందర్భంగా రాష్ట్ర హోంశాఖా మంత్రి వి.అనిత, ఇతర అధికారులతో కలిసి టెంపుల్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు.అనంతరం మోడల్ గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేస్తున్న కంట్రోల్ రూంను పరిశీలించి ఏర్పాట్లపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర హోంశాఖా మంత్రి మాట్లాడుతూ ఈనెల 11 నుండి 15 వ తేదీ వరకు భవాని దీక్ష విరమణలు జరగనున్నాయి, 6 లక్షల మంది కి పైగా భక్తులు వస్తారని అంచనా వేస్తున్నాం, ఇంద్రకీలాద్రి కొండ చుట్టూ 9 కిలోమీటర్లు మేర గిరి ప్రదక్షిణ చేసిన అనంతరం భక్తులు అమ్మ వారిని దర్శించుకుంటారు. 11 నుండి 15 వరకు వి ఐ పి, వి వి ఐ పి దర్శనలు రద్దు, భవాని భక్తులు కోసం మూడు హోమగుండాలు ఏర్పాటు చేశాం, క్యూ లైన్ లో ఉండే భక్తులకు పాలు, బిస్కెట్స్, మజ్జిగ, వాటర్ బాటిల్స్ అందిస్తాం, చిన్న పిల్లలకు మిగతా 2లో...

## కృష్ణాజిల్లా నూతన డీఈవోగా యువి సుబ్బారావు 2

**ప్రస్తుతమున్న డీఈవో పి వి జె రామారావు పల్నాడు జిల్లాకు బదిలీ**

**పదవ తరగతి పరీక్షల ముందు డిఇఓల బదిలీల ప్రక్షాళన**



## రైతుల్ని ఇబ్బంది పెట్టవద్దు

**ధాన్యం పూర్తిగా కొనుగోలు చేస్తాం**

**ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు**



**గన్నవరం మేజర్ న్యూస్ :** రైతుల వద్ద ఉన్న ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధరకే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు రైతులకు భరోసా ఇచ్చారు. మంగళ వారం సాయంత్రం గన్నవరం మండలం పురుషోత్తపట్నం గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడి రైతు సేవా కేంద్రం ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను, రైతులకు ధాన్యం చెల్లింపులను ఆయన పరిశీలించారు. అనంతరం గ్రామంలోని లక్ష్మీ మారుతి రైస్ మిల్లును సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ గత నెలలో వచ్చిన మెంతా, దిత్వా తుఫాన్‌ల కారణంగా రైతులు మిగతా 2లో

# అన్ని విధాల నియోజకవర్గం అభివృద్ధి



**ఏ ఏ అభివృద్ధి పనులు ఏ ఏ స్థితిలో చర్చలు**

**ప్రతిష్టాత్మకంగా విజన్ యాక్షన్ యూనిట్**

**కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** పెనమలూరు నియోజకవర్గంలో ఉన్న సమస్యలను పరిష్కరించి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం పెనమలూరు మండలం ఫోరంకిలోని ద్వారకా కన్వెన్షన్‌లో జిల్లా కలెక్టర్ శాసనసభ్యులు బోడే ప్రసాద్‌తో కలసి పెనమలూరు నియోజకవర్గ అభివృద్ధి సమీక్షా సమావేశం నిర్వహించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గాలకు సంబంధించి చాలా ప్రతిష్టాత్మకంగా విజన్ యాక్షన్ యూనిట్ రూపొందించిందన్నారు. జిల్లాలో ప్రతి నియోజక వర్గంలో నియోజకవర్గ సమీక్ష సమావేశం నిర్వహించి కీలక పనితీరు సూచికలు కీ పర్ఫామెన్స్ ఇండికేటర్స్ సాధించుటకు నియోజకవర్గ మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)



## దీక్షల విరమణకు పటిష్ట ఏర్పాట్లు

తప్పిపోకుండా చేతికి స్కానర్ టాగ్ పెడుతున్నాము, 60 లక్షల లడ్డులు భక్తులకు అందుబాటులో ఉంటాయి, భక్తులకు నిత్య అన్నదానం జరుగుతుంది. శానిటేషన్ సిబ్బందిని అన్ని టెంపుల్ అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం జరిగింది, భవాని భక్తులు స్నానాలు ఆచరించడానికి ఘాట్‌లలో జల్లు స్నానాలు ఏర్పాటు చేసాం, భవాని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నాం తెలియజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు మాట్లాడుతూ.... ఈ సారి భవాని దీక్షా విరమణను, దసరా మహోత్సవాల్లానే అత్యుత్తమంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అన్నీ రకాల వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది, ఈ సారి హోల్డింగ్ ఏరియాల డిజైన్ కూడా కొంత మార్పు చేసి ఎటునుంచి వచ్చిన భక్తులైనా ఒకే సమయానికి అమ్మవారి ధర్శనం చేసుకునేలాగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, రెండు షిఫ్టుల్లో సుమారు 3000 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. భవాని భక్తుల కోసం ప్రత్యేక యాప్ రూపొందించబడిందని, దర్శనానికి వచ్చే భక్తులు ఈ యాప్ ద్వారా సమాచారం పొందాలని, అదేవిధంగా లడ్డూలను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకునే అవకాశమున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో హోం మినిస్టర్‌తోపాటు, నగర పోలీస్ కమిషనర్, డి.సి.పి.లు మున్సిపల్ కమిషనర్, టెంపుల్ ఈ.ఓ., ఎ.డి.సి.పి., ఏ.సి.పి.లు, ఇన్స్పెక్టర్లు, దేవస్థాన అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## కృష్ణాజిల్లా నూతన డీఈవోగా యువి సుబ్బారావు

**ప్రస్తుతమున్న డీఈవో పి వి జె రామారావు పల్నాడు జిల్లాకు బదిలీ**

**పదవ తరగతి పరీక్షల ముందు డిఇఓల బదిలీల ప్రక్షాళన**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా నూతన డిఈఓగా యూవీ సుబ్బారావు ను రాష్ట్ర విద్యాశాఖ నియమించింది. రాష్ట్రంలో కొంతమంది డి ఈ ఓ ల బదిలీలల్లో భాగంగా సుబ్బారావు కృష్ణాజిల్లాకు నియమితులయ్యారు. ఇప్పటివరకు ఇక్కడ పని చేస్తున్న పీవీజే రామారావు పల్నాడు జిల్లాకు డిఈఓ గా బదిలీ అయ్యారు. 2026 మార్చి నెలలో 10వ తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకొని, రాష్ట్రంలో ఎక్కువ భాగం డీఈఓ ల బదిలీ జరిగింది. రాష్ట్ర విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా తీసుకుని డీఈవోల బదిలీపర్వం నిర్వహించింది. పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని సదుద్దేశంతో, రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు భోగట్ట. సుబ్బారావు గతంలో ఈ జిల్లాలో జిల్లా ఉప విద్యాశాఖ అధికారిగా బందరు డివిజన్ లో పని చేసి మంచి పేరు తెచ్చుకున్నారు. సౌమ్యుడు, వివాదరహితునిగా సుబ్బారావుకి పేరు ఉంది. నూతన డిఈఓ సుబ్బారావు హయాంలో పదవ తరగతి పరీక్ష ఫలితాలు 2026 లో విజయ దంకాతో, జిల్లాను సుబ్బారావు అగ్రభాగంలో నిలబెడతారని ఆశిద్దాం.!

## రైతుల్ని ఇబ్బంది పెట్టవద్దు



తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, తుఫాన్ భారీ నుండి పంటను రక్షించుకునేందుకు యంత్రాల సాయంతో వరి కోతలు పూర్తి చేసారని యంత్రాలతో కోసిన ధాన్యంలో తేమ శాతం అధికంగా ఉంటుం దన్నారు. రైతులు దాన్యాన్ని పూర్తిగా ఎండబెట్టాలని తేమ శాతం 17 లోపు వచ్చే వరకు అరబెట్టాలని సూచించారు. 17 లోపు తేమ శాతం ఉంటే ప్రభుత్వ మద్దతు ధర బస్తాకి రూ. 1777లు వస్తుందన్నారు. బాపులపాడు మండలంలో 32,693 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాల్సి ఉండగా ఇప్పటివరకు 4,855 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామన్నారు. గన్నవరం మండలంలో 31,316 మెట్రిక్ టన్నుల ధాన్యానికి గాను 6,945 మెట్రిక్ టన్నులు, ఉంగుటూరు మండలంలో 69,470 మెట్రిక్ టన్నులకు గాను 18,968 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించినట్లు యార్లగడ్డ వివరించారు. ప్రభుత్వం సేకరించిన ధాన్యానికి 48 గంటల్లో రైతులు ఖాతాలో డబ్బు జమ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బంది పెట్టవద్దని అధికారులకు సూచించారు. తేమశాతం విషయంలో స్వల్ప తేడా ఉన్నప్పటికీ రైతులకు మద్దతు ధర లభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, తహసిల్దార్ శివయ్య, ఎంపీడీవో స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

# అన్ని విధాల నియోజకవర్గం అభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)



వారీగా శ్రద్ధ చూపుతున్నామన్నారు. ఏ ఏ అభివృద్ధి పనులు ఏ ఏ స్థితిలో ఉన్నాయో ఏమైనా ఇబ్బందులు ఉంటే ఎలా పరిష్కరించాలో వాటన్నిటి పైన ఈ సందర్భంగా చర్చించడం జరిగిందన్నారు. అన్ని సమస్యలను పరిష్కరించి నియోజకవర్గం అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలు చేపడతామన్నారు. తదనంతరం పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖలతోనూ కలసి సమీక్షించామని, దీర్ఘకాలిక సమస్యలు అయినటువంటి భూ సమస్యల పైన దృష్టి పెట్టామన్నారు. ఉయ్యూరు డివిజన్లో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి సంబంధించి స్థలం ఇస్తామని దాత సజ్జ వెంకటేశ్వరరావు ముందుకు వచ్చారని, నిధులు ఏ విధంగా సమకూర్చుకోవాలో కార్యాలయాలు ఎలా నిర్మించాలో నిర్మాణం ఎలా పూర్తి చేయాలో చర్చించామన్నారు. తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో ప్రజల సహకారంతో ఎక్కువగా పన్నులు వసూలు చేసి ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలను మొదటి ప్రాధాన్యతగా కల్పించాలని అధికారులకు సూచించామన్నారు. ముస్లిం సోదరులకు ఈద్గా కాంపౌండ్ ఏర్పాటుకు చర్చించామన్నారు. మురుగునీటి వ్యవస్థ సమస్యగా ఉందని ఆక్రమణలను తొలగించుటకు అక్కడ ఉన్నవారికి ప్రత్యామ్నాయంగా స్థలం కేటాయించేందుకు ప్రధానంగా భూమి సమీకరణపై చర్చించామన్నారు. అమృత 2.0 కింద కేంద్ర ప్రభుత్వ నిధులతో ఇంటింటికి తాగునీటి అవసరాలు తీర్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించామన్నారు. మరికొన్ని సమస్యలను కూడా నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని ఆదేశించామన్నారు. ఈ సమావేశంలో ఉయ్యూరు ఆర్డిఓ బిఎస్ హేలా షారోన్, డ్వామా పిడి శివ, డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, జడ్పీ సీఈవో కే కన్నమ నాయుడు, గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి పోతురాజు, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ ఈ సోమశేఖర్, ఆర్ అండ్ బి ఈ లోకేష్, పౌరసరఫరాల సంస్థ డిఎం శివరాం ప్రసాద్, జిల్లా ఉద్యాన అధికారి జే జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, తాడిగడప మున్సిపల్ కమిషనర్ నజీర్, నియోజకవర్గం లోని తహసిల్దార్ లు, ఎంపీడీవోలు తదితర అధికారులు పాల్గొన్నారు.



## స్వచ్ఛ చల్లపల్లికి రాజ్యసభ సభ్యులు విజయేంద్ర ప్రసాద్ సహకారం

**రాజ్యసభ నిధుల నుంచి రూ.50 లక్షలు మంజూరు రూ.19లక్షలతో స్మశాన వాటికలో సీసీ రహదారి నిర్మాణం**

చల్లపల్లి, మేజర్ న్యూస్ : రాజ్యసభ సభ్యులు, ప్రముఖ సినీ రచయిత కె.వి. విజయేం ద్రప్రసాద్ స్వచ్ఛ చల్లపల్లికి సహకారం అందిస్తున్నారు. చల్లపల్లిలో స్ఫూర్తివంతంగా జరుగుతున్న స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమం గురించి తెలుసుకున్న ఆయన ఎంతో సంతోషం వ్యక్తంచేశారు. స్వచ్ఛ చల్లపల్లికి తనవంతు చేయూత అందిస్తానని గతంలో హామీఇచ్చిన ఆయన రాజ్యసభ సభ్యుని నిధుల నుంచి రూ.50 లక్షలు చల్లపల్లికి కేటాయించారు. ఎంపీ నిధులను స్మశానవాటికల అభివృద్ధికి వినియోగించేలా నిర్ణయించగా, ఆ నిధుల్లో రూ.19లక్షలతో దళితవాడసమీపంలో ఉన్న హిందూ స్మశానవాటికలో రహదారి నిర్మాణానికి ప్రతిపాదించి అనుమతులుపొందారు. ఈ మేరకు 242 మీటర్ల మేర సీసీ రహదారిని నిర్మిస్తుండగా, పనులను ప్రారంభించారు. సర్పంచ్ పైడి పాముల కృష్ణకుమారి, స్వచ్ఛ చల్లపల్లి రథసారధి డాక్టర్ డిఆర్కె.ప్రసాద్, వైస్‌ఎంపీపీ మోర్ల రాంబాబు, ఎంపీటీసీ, కార్పోరేషన్ డైరెక్టర్ పైడిపాముల స్వప్నలు సీసీ రహదారి నిర్మాణానికి భూమిపూజ చేసి పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఏఈ బొప్పన శ్రీనివాసరావు, విశ్రాంత ఏఈ వేముల శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశం ప్రతిపాదనలపై కమిషనర్ శాఖాధిపతులతో సమీక్ష

**అజెండా అంశాలపై ప్రస్తుత పరిస్థితుల పరిశీలన, చర్యలపై దృష్టి**



విజయవాడ, మేజర్ న్యూస్ : విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల తమ ఛాంబర్ లో రానున్న సాధారణ సర్వ సభ్య సమావేశం లోగల అజెండా విషయాలపై శాఖాధిపతులతో చర్చించారు. విజయవాడ నగరాభివృద్ధికి ప్రజా ప్రతిపాదనలకు పొందుపరిచిన సాధారణ సర్వసభ్య సమావేశపు అజెండాలో అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి వాటిపై ప్రస్తుతమున్న స్థితిగతులు, తీసుకోవాల్సిన చర్యలు పూర్తిస్థాయిలో తెలుసుకోవాలని అన్నారు. జోన్ వారీ అభివృద్ధి పనులు, ప్రజలకు అందించాల్సిన మౌలిక సదుపాయాలు అందించే కౌన్సిల్ ఎజెండా ప్రతిపాదనలు సహకరించాలని అన్నారు.

...

## బాలికల వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ చేసిన యార్లగడ్డ



**గన్నవరం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దావాజీగూడెం గ్రామంలో గల బాలికల వసతి గృహాలను ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆకస్మికి తనిఖీ చేశారు. మంగళవారం సాయంత్రం గ్రామంలోని ఎస్సీ, బీసీ బాలికల వసతి గృహాలను తనిఖీ చేసిన ఆయన బాలికల వసతి గదులను, భోజనశాలను, మెనూ పరిశీలించి విద్యార్థినిలకు పెడుతున్న ఆహారాన్ని రుచి చూశారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని విద్యార్థినిల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం యార్లగడ్డ మాట్లాడుతూ వసతి గృహాల అభివృద్ధికి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వసతి గృహం లో ఉంటున్న బాలికలకు ప్రభుత్వం నిర్దేశించిన మేరకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. బాలికల భద్రతపట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని మసతి గృహ అధికారులను ఆదేశించారు. బాలికల వసతి గృహాల వద్ద కు అకతాయిల రాకుండా పోలీసులు పర్యవేక్షించాలని, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని పోలీసులను ఆదేశించారు. స్థానికులు పలు సమస్యలను యార్లగడ్డ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఆయన వాటిని పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, తహసిల్దార్ శివయ్య, ఎంపీడీవో స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికను బలవంతంగా మానభంగం చేసిన నిందితునికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.10,000 జరిమానా

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** మాచవరం పోలీసు స్టేషన్ పరిదిలోని విజయనగర్ కాలని ఏరియాలో తన తల్లి ఇద్దరు తమ్ముడులతో నివసించు ఫిర్యాది (16) కొంతకాలం హాస్టల్ నందు చదువుకుని కరోనా వచ్చినప్పటి నుండి ఇంటిదగ్గరే ఉంటున్నట్లు, ఈ క్రమంలో మారుతీ నగర్ ఏరియాలో నివసించే సాయి అనే వ్యక్తి పరిచయమైనట్లు, అప్పుడప్పుడు ఫోన్లో మాట్లాడుకునేవారని, ఈ క్రమంలో ది.23.07.2021 తేదీన ఇంటిలో ఎవ్వరూ లేని సమయంలో సాయి కుమార్ వచ్చి బయటకు తీసుకువెళ్లినట్లు, గుణదల సమీపంలో హోటల్ నందు రూం లోనికి తీసుకువెళ్లి ప్రేమిస్తున్నాను పెళ్ళి చేసుకుంటాను అని చెప్పి బలవంతంగా మానభంగం చేసినట్లు బాధితురాలు ఇంటికి వచ్చి తల్లికి చెప్పగా, ఇద్దరూ కలిసి మహిళా పోలీస్ స్టేషన్ కు సదరు ఘటనపై చర్య తీసుకోవాలని ఇచ్చిన ఫిర్యాదుపై మహిళా పోలీస్ స్టేషన్ పోలీస్ వారు కేసు నమోదు చేసి ధర్యాప్తు ప్రారంభించిన్నారు. ధర్యాప్తు అనంతరం మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.వాసవి ది.26.07.2021 తేదీన విజయవాడ మాచవ రం మారుతీనగర్ ఏరియాకు చెందిన మెడేపల్లి సాయి కుమార్ అలియాస్ సాయి (23) ను అదుపులోనికి తీసుకుని అరెస్టు చేసి కోర్ట్ లో హాజరుపరచడం జరిగింది. అనంతరం చార్జ్ షీట్ ఫైల్ చేసినారు. విచారణ అనంతరం నిందితుడి నేరం ఋజువైనందున మంగళవారం విజయవాడ పోక్సో కోర్టు జడ్జి వేల్పుల భవానీ నిండితుడికి 20 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష, 10,000 జరిమాన విధించారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గడ్డం రాజేశ్వరరావు, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.వాసవి, సి.యమ్.ఎస్. ఇనస్పెక్టర్ జగదీశ్వరరావు, సి.ఎమ్.యస్. సిబ్బంది పర్యవేక్షణలో మొత్తం 15 మంది సాక్షులను విచారించారు.

# కోటి సంతకాల సేకరణకు విశేష స్పందన

## మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పర్యవేక్షణ





**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడాన్ని వ్యతిరేకిస్తూ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి విద్యార్థుల నుంచి విశేష స్పందన లభిస్తుంది. మంగళవారం వంతెన సెంటర్ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల పరిసరాల్లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బైపిసి విద్యార్థులకు రాబోయే రోజుల్లో మెడికల్ కాలేజీలు ప్రైవేటు పరం అయితే మెడిసిన్ విద్య చాలా భారమవుతుందని, పేద విద్యార్థులకు అందుబాటులో ఉండాలి అంటే మెడికల్ కాలేజీలు ప్రభుత్వం ఆధీనంలో ఉండాలని అన్నారు. ప్రయాణీకులు, విద్యార్థులు, ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు ఈ కార్యక్రమంలో పాల్గొని సంతకాలు చేశారు. రేపటి మా భవిష్యత్ కోసం మెడికల్ కళాశాలలను ప్రభుత్వమే నిర్వహించాలని కొంతమంది విద్యార్థులు అభిప్రాయ పడ్డారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ అవనిగడ నియోజకవర్గంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంకు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరచి మెడికల్ కళాశాలలన్నీ ప్రభుత్వమే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ పంచాయితీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు సింహాద్రి వెంకటేశ్వరరావు పార్టీ నాయకులు గాజుల జయ గోపాల్, మద్ది చిన్నా, చింతలపూడి బాలు, గరికపాటి కృష్ణారావు, అవనిగడ్డ రంగనాథ్, కొల్లాల మధు లతో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వర్గీయ మండల విగ్రహానికి కొడాలి నాయకుల ఘన నివాళి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** గాంధేయవాదిగా కృష్ణారావు జీవితం ఆదర్శనీయమని టీడీపీ ఘంటసాల మండల అధ్యక్షుడు తుమ్మల చౌదరిబాబు అన్నారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ పునర్నిర్మాత స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం స్థానిక వంతెన సెంటర్లోని కృష్ణారావు విగ్రహానికి తుమ్మల చౌదరిబాబు, ఎమ్మెల్యే తనయుడు మండలి వెంకట్రామ్, ఘంటసాల మండలం కొడాలి గ్రామం నుంచి మాజీ ఎంపీపీ మట్టా రాజారావు, మాజీ ఎంపీటీసీ గోగినేని వెంకట కృష్ణారావు, టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు కంఠంనేని రాజగోపాల్, నాయకులు తుమ్మల పట్టాభి రామారావు, కొడాలి వెంకట శివాజీ, వీరంకి నాగరాజు, లంకా కోటేశ్వరరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం, మండలి అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, టీడీపీ టౌన్ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, పీఏసీఎస్ చైర్మన్లు యలవర్తి చిన్నా, మాదివాడ రత్నారావు, యర్రంశెట్టి సుబ్బారావు, శ్రీ లంకమ్మ దేవస్థానం చైర్మన్ అన్నపరెడ్డి వెంకటస్వామి, శివాలయం చైర్మన్ ఘంటసాల రాజమోహనరావు (కన్నయ్య), దివిసీమ లలిత కళ సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్ పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# బూత్ బలోపేత ప్రచారంలో రాష్ట్ర ఖమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ 'సజ్జా అజయ్'



**మైలవరం మేజర్ న్యూస్ :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం, మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ సూచనలతో.. బూత్ బలోపేత ప్రచార కార్యక్రమంలో భాగంగా.. ఎన్టీఆర్ జిల్లా.. మైలవరం నియోజకవర్గం, మైలవరం మండలం, పుల్లూరు, చిలుకూరువారి గూడెం, సీతారాంపురం తండా, పరిధిలోని (బూత్ 68,72,73) జరిగిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర ఖమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ సజ్జ అజయ్, అబ్జర్వర్ గా పాల్గొన్నారు. ఈ సమావేశంలో పై బూత్ లలో, గత ఎన్నికల్లో తక్కువ మెజారిటీ రావడంపై,విశ్లేషణ చేసి బూత్ ల, బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.గ్రామంలో ప్రజల కు అవసరమైన మౌలిక సదుపాయాలు గుర్నిసీనియర్ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వజ్రాల కుమార్ రెడ్డి ని,, పిఏసిఎస్ చైర్మన్ వజ్రాల సురేష్ కుమార్ రెడ్డి ని.. సమస్యలు అడిగి తెలుసుకొని పరిష్కారం చూపే విధంగా అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్ళుటకు,అజయ్ కృషి చేస్తాను అని, తెలియజేశారు.. సంక్షేమ పథకాలు సూపర్ సిక్స్ పథకాల గురించి నాయకులకు కార్యకర్తలకు వివరించారుఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల క్లస్టర్ ఇంచార్జ్ లు, యూనిట్, బూత్ కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# విత్తన, కరెంటుబిల్లు ఉపసంహరించుకోవాలని ప్రతులు దగ్ధం



**మైలవరం మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చే బిల్లుల వల్ల రైతాంగానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు రావుల సుబ్బారావు, వజ్రాల వెంకటరెడ్డిలు ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పాత చంద్రగూడెం సెంటర్ వద్ద కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన విత్తన బిల్లు 2025, విద్యుత్ సవరణ 2025 బిల్లు ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చే ఈ బిల్లుల వల్ల కార్పొరేట్లు, ప్రైవేటు వారికే అనుకూలం అని అన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వం విత్తన చట్టాన్ని ప్రైవేటుకు, అప్పజెప్పాలని ఉద్దేశంతోనే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. ఇదే గనక జరిగితే రైతాంగం తీవ్ర సంక్షోభంలో పడుతుందని ఆవేదనవ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చే బిల్లులకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. రైతులందరూ మోడీ ప్రభుత్వం తీసుకువచ్చే బిల్లులకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల ఉపాధ్యక్షులు సిహెచ్ సుబ్బారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## గెలాక్సీ జెడ్ ట్రైఫోల్డ్ వచ్చేసింది




**విజయవాడ మేజర్ న్యూస్ :** శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ నూతన ఉత్పత్తి 'గెలాక్సీ జెడ్ ట్రైఫోల్డ్' విడుదలను ప్రకటించింది. మొబైల్ ఏఐ యుగంలో కొత్త రకం డిజైన్లలో శాంసంగ్ తన ఆధిపత్యాన్ని దీని ద్వారా మరింత విస్తరిస్తోంది. ఫోల్డబుల్ విభాగంలో ఒక దశాబ్దపు ఆవిష్కరణల పునాదిపై ఈ గెలాక్సీ జెడ్ ట్రైఫోల్డ్‌ను నిర్మించారు. మల్టీ-ఫోల్డింగ్ డిజైన్ కోసం ప్రత్యేకంగా రూపొందించిన అత్యంత అధునాతన ఫోల్డబుల్ టెక్నాలజీతో... ఇది ఇంజనీరింగ్ నైపుణ్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. దీని స్లిమ్ ప్రొఫైల్ ప్రీమియం ఫోన్ పోర్టబిలిటీని నిర్ధారిస్తూ, అత్యుత్తమ పనితీరును అందిస్తుంది. రెండుసార్లు తెరిచినప్పుడు, ఇది 10 అంగుళాల అద్భుతమైన డిస్ప్లేను ఆవిష్కరిస్తుంది. ఇది ఉత్పాదకతను, సినిమా వీక్షణ అనుభవాన్ని మరో స్థాయికి తీసుకువెళుతుంది. ఇంతకు ముందెన్నడూ చూడని విధంగా, బెస్ట్-ఇన్-క్లాస్ మొబైల్ అనుభవాన్ని ఇది అందిస్తుంది.

## ఇన్‌స్టామార్ట్‌తో శాంసంగ్ భాగస్వామ్యం

**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశపు అతిపెద్ద కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్, ప్రముఖ క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్ 'ఇన్‌స్టామార్ట్'తో భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఈ భాగస్వామ్యం ద్వారా ప్రధాన నగరాల్లో గెలాక్సీ ఉత్పత్తులను తక్షణమే అందుబాటులోకి తీసుకురానుంది. ఈ సహకారం ద్వారా, శాంసంగ్ తన విస్తృతమైన గెలాక్సీ స్మార్ట్‌ఫోన్‌లు, టాబ్లెట్‌లు, వేరబుల్స్, యాక్సెసరీలకు వేగవంతమైన, అనుకూలమైన యాక్సెస్‌ను అందిస్తుంది. కస్టమర్లు ఎంపిక చేసిన గెలాక్సీ పరికరాలను ఇన్‌స్టామార్ట్‌లో ఆర్డర్ చేయవచ్చు, వాటిని నిమిషాల్లోనే తమ ఇంటి వద్దకే డెలివరీ పొందవచ్చు. ఈ భాగస్వామ్యం ద్వారా వినియోగదారులకు తమ పరికరాలను మరింత చేరువ చేస్తున్నామని అని శాంసంగ్ ఇండియా ఎంఎక్స్ బిజినెస్ డైరెక్టర్ రాహుల్ పహ్వా అన్నారు. శాంసంగ్‌తో నేరుగా భాగస్వామ్యం కావడం ద్వారా, అధిక నాణ్యత గల పరికరాలు ఇప్పుడు కేవలం కొన్ని ట్యాప్‌లు, 10 నిమిషాల దూరంలోనే ఉన్నాయని నిర్ధారిస్తున్నామని ఇన్‌స్టామార్ట్ ఏవిపి మనేందర్ కౌశిక్ పేర్కొన్నారు.

## బాధితులకు అండగా గద్దె రామమోహన్, క్రాంతి



**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** స్థానిక 20వ డివిజన్ రణదివే నగర్‌లో ఇటీవల జరిగిన అగ్నిప్రమాద ఘటనలో నష్టపోయిన కుటుంబాలను టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ మంగళవారం ఉదయం పరామర్శించి నిత్యావసర సరుకులు, దుప్పట్లు, చీరలు, కండువాలతో పాటు ఇతర వస్త్రాలు అందించి అండగా నిలిచారు. సోమవారం ఇదే బాధితులను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కూడా పరామర్శించి, తన సొంత నిధుల నుంచి రూ.15,000 ఆర్థిక సహాయం అందించారు. ఎమ్మెల్యే ఆదేశాలు మేరకు ఆయన కుమారుడు గద్దె క్రాంతి కూడా బాధితులను పరామర్శించి వారికి నెలరోజులకు సరిపడా నిత్యావసర సరుకులు, అలాగే దుప్పట్లు, చీరలు, కండువాలు, లుంగీలు, ఇతర అవసరమైన వస్త్రాలు అందించారు. అవసర సమయంలో ప్రజలకు అండగా నిలవడం తమ బాధ్యత అని గద్దె క్రాంతి కుమార్ తెలిపారు. ప్రభుత్వం తరఫున కూడా తగిన సాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అగ్నిప్రమాదంతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు గద్దె కుటుంబం అందించిన ఈ సహాయం అక్కడి ప్రజల్లో నమ్మకాన్ని, ధైర్యాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో డివిజన్ టీడీపీ అధ్యక్షులు గల్లా శ్రీనివాస్, మోటేపల్లి చిన్నా, పొనమాల లక్ష్మీ, బందారు కుమారి, వన్నెంరెడ్డి రాధా, రేమాల సత్యనారాయణ, గుండు శ్రీను, పోలుకొండ రామమోహన్, పవన్, కొక్కెర తిరుపతయ్య పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థికి ఆధార్ తప్పనిసరి.... ఎంఈఓ చిట్టిబాబు



**జగ్గయ్యపేట, మేజర్ న్యూస్ :** మండలంలోని విద్యాశాఖాధికారి ఎల్ చిట్టిబాబు విద్యాసంస్థలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలలో చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి ఆధార్ తప్పనిసరి అని, ఆధార్ కార్డు ఉంటేనే తల్లికి వందనం పథకం, ఇతర ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని, లేనిచో విద్యార్థులు లబ్ధి పొందలేరని ఆయన అన్నారు. మండలంలో చేపట్టిన ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా మంగళవారం గౌరవరం గ్రామంలోని ఎంపీపీఎస్(మెయిన్) పాఠశాలలో ఆధార్ లేని విద్యార్థులు సయ్యద్ మాజ్ మాషా వారి ఇంటిని ఉపాధ్యాయులతో కలిసి వెళ్లి, సందర్శించి, వారి పిల్లలకు ఆధార్ ను తీసుకోవాల్సిందిగా తల్లిదండ్రులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌తో బొబ్బా గోవర్ధన్ కీలక భేటీ.



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నారా లోకేష్‌ను అవనిగడ్డ నియోజకవర్గానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకులు, ఎన్నారై, వ్యాపారవేత్త బొబ్బా గోవర్ధన్ మర్యాదపూర్వకంగా కలిశారు. నారా లోకేష్ శాన్ ఫ్రాన్సిస్కో లో వివిధ అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులతో జరుగుతున్న సమావేశాల సందర్భంగా, అమెరికాలో పలు రాష్ట్రాల్లో విజయవంతమైన రెస్టారెంట్ వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్వహిస్తున్న బొబ్బా గోవర్ధన్ లోకేష్‌ను కలిసి, తన వ్యాపార రంగ అనుభవాలను వివరించారు. సామాన్య ఉద్యోగిగా ప్రస్థానాన్ని ప్రారంభించి, వ్యాపార రంగంలో గణనీయమైన స్థాయికి ఎదిగిన గోవర్ధన్ ప్రయాణాన్ని లోకేష్ ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అవనిగడ్డ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ప్రస్తుత పరిస్థితులు, పార్టీ బలోపేతం, రాబోయే కార్యాచరణపై ఇద్దరి మధ్య స్వల్పంగా చర్చ జరిగినట్లు సమాచారం. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై కూడా వారు అభిప్రాయాలు పంచుకున్నట్లు తెలిసింది.

## ప్రభుత్వ విప్ పిడుగు హరి ప్రసాద్‌ని, ఎమ్మెల్యే వసంతని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నేతలు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మంగళవారం జనసేన పార్టీ మంగళగిరి ప్రధాన కార్యాలయంలో జనసేన మైలవరం ఇంచార్జి అక్కల గాంధీ ఆధ్వర్యంలో జనసేన శాసనమండలి సభ్యులు, ప్రభుత్వ విప్ పిడుగు హరి ప్రసాద్‌ని కొండపల్లి మున్సి పల్ కో-ఆప్షన్ సభ్యులు యర్రంశెట్టి నాని, ఎన్టీఆర్ జిల్లా విజిలెన్స్, మానిటర్ సభ్యులు బుల్లా రాజు మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శలువతో సత్కరించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ బాధ్యతాయుతంగా పని చేస్తూ కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు చెరుకుమల్లి సురేష్, జి. కొండూరు మండల అధ్యక్షులు నరసింహారావు, రమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**జగ్గయ్యపేట మేజర్ న్యూస్ :** మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో రాత్రి సెమీ క్రిష్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఎస్ ఐ చర్చి డి సి గంట ఆనందరావు ముఖ్య అతిథిగా విచ్చేసి క్రిస్మస్ సందేశాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పండుగకు ముందు సన్నాహకంగా సెమీ క్రిస్టమస్ జరుపుకుంటారని, నజరేతుడైన యేసు దివి నుండి భూమికి మానవుల యొక్క పాప పరిహార్థం వచ్చారని, ఆయన యొక్క బోధనలు నేనే సత్యం, జీవం, మార్గం అని ఆయన బోధనలను అందరూ ఆచరించతగినవని అన్నారు. ఈ సందర్భంగా సెమీ క్రిస్టమస్ కేక్ ను కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం 36 మంది పేద మహిళలకు స్థానిక సంఘ కాపరి పి విజయలక్ష్మి ఆర్థిక సహాయంతో చీరలు పంపిణీ చేశారు. అనంతరం ప్రేమ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిథులు పి కనకరాజు, పి ఇమ్మాన్యుయేలు, డి వినోద్ బాబు, సంఘ పెద్దలు కె సుధాకర్, డొక్కా బాబు, కే ప్రభాకర్ రావు, కే బుచ్చిబాబు, ఎం అచ్చేశ్వరరావు, కే శోభారాణి, ఎం సురేష్, అనురాధ, కే చిట్టిబాబు, కే ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా...

# కోటి సంతకాలకు విశేష స్పందన



**జగ్గయ్యపేట, మేజర్ న్యూస్ :** పట్టణంలో దిగ్విజయంగా 60 వేల పైచిలుకు కోటి సంతకాల సేకరణ పూర్తి చేయడం జరిగిందని జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం ఉదయం 10:00 గంటలకు జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి కార్యాలయం నుంచి కోటి సంతకాల సేకరణ వాహనం ప్రారంభం అవుతుందని అన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్‌సిపి తలపెట్టిన కోటి సంతకాల స్వీకరణకు జగ్గయ్యపేట నియోజకవర్గంలో అనూహ్య స్పందన లభించిందని ఆయన అన్నారు. జగ్గయ్యపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి విలేకరులతో మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 10 నియోజకవర్గ స్థాయిలో కోటి సంతకాల సేకరణ పత్రాలను ఒక ప్రత్యేకమైన వాహనాల ద్వారా నియోజవర్గ కార్యాలయం నుంచి జిల్లా కార్యాలయానికి పంపడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, నియోజకవర్గ పరిశీలికులు వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శి ఆళ్ల చల్లారావు ముఖ్య నాయకులు పాల్గొంటారని ఆయన తెలియజేశారు. ఈ నెల 15న జిల్లా స్థాయిలో చేపడుతున్నట్లు తెలిపారు. కోటి సంతకాల ర్యాలీకు ప్రతి గ్రామం నుంచి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు. చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతులు, విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల కాక, రైతులకు ఎరువులు విత్తనాలు, పంట కొనుగోలు చేయలేక, నిరుద్యోగ భృతి అందక యువతి ఇబ్బంది పడుతున్నారు అన్నారు. కోటి సంతకాల సేకరణతో చంద్రబాబు సర్కారు నిర్ణయం తప్పని తేలిపోయిందని అన్నారు. ప్రభుత్వం వైద్య కళాశాల ప్రైవేటు కరణ ప్రతి ఒక్కరూ ఖండిస్తున్నారని ఆయన చెప్పారు.ప్రతి నియోజకవర్గం నుంచి సుమారు 50 వేల నుంచి 60000 సంతకాలు సేకరణ అయినట్టు తెలిపారు. జగ్గయ్యపేట నియోజకవర్గం లో 60 వేల పైచిలుకు సంతకాలు పూర్తయినట్లు ఆయన తెలిపారు. ఈనెల 10 న నియోజవర్గ కేంద్రాల నుంచి 15న జిల్లా కేంద్రాల్లోనూ సంతకాల స్వీకరణ ర్యాలీ చేపడతామన్నారు అనంతరం వాటిని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 17న గవర్నర్ కి 175 నియోజకవర్గాల కోటి సంతకాలను అందజేస్తారని తెలిపారు. సుమారు రెండు నెలల పాటు నిర్వహించిన సంతకాల స్వీకరణకు విశేష స్పందన వచ్చిందని తెలిపారు చంద్రబాబు తప్పుడు నిర్ణయాన్ని తిప్పికొట్టేందుకు వైఎస్ఆర్‌సిపి సిద్ధంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బూడిద నరసింహారావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు మండవ శ్రీనివాస్, గింజుపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర చేనేత విభాగ అధికార ప్రతినిధి పెంటి శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దర్శనాల వెంకటరమణ, సీనియర్ నాయకులు లాహోరీ బద్దు నాయక్, జిల్లా యువజన విభాగ ఉపాధ్యక్షులు బజార్ సాయి, పట్టణ కార్యదర్శి దార్ల ప్రసన్నకుమార్, పట్టణ మున్సిపల్ విభాగ అధ్యక్షులు అన్నెపాక మురళి, పట్టణ క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు దారెల్లి మహేష్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మన్నె అప్పారావు, 11వ వార్డు అధ్యక్షుడు సుంకర కేశవ, నవాబుపేట గ్రామ పార్టీ అధ్యక్షులు చింతా నాగేశ్వరరావు, చింతల కాశేశ్వరరావు, మారిశెట్టి అనిల్, దారెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## నీటి పరీక్షలు నిర్వహించి, శుద్ధమైన తాగునీరే భక్తులకు పంపిణీ చెయ్యండి







**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నీటి పరీక్షలు నిర్వహించి, శుద్ధమైన తాగునీరే భక్తులకు పంపిణీ చెయ్యాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా ఎం జి రోడ్డు, పున్నమి ఘాట్, కృష్ణవేణి ఘాట్, భవాని ఘాట్ ప్రాంతాలన్నీ పర్యటించి భవాని దీక్ష విరమణల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా ఎంజి రోడ్ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద పునః నిర్మాణం చేస్తున్న మరుగుదొడ్లను పరిశీలించారు. త్వరగా పూర్తిచేసి త్వరలో అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. తదుపరి పున్నమి ఘాట్, కృష్ణవేణి ఘాట్, భవాని ఘాట్ ప్రాంతాలన్నీ పర్యటించి భవాని దీక్ష విరమణలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు అన్ని పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం రాత్రి కల్లా తాత్కాలిక మరుగుదొడ్లన్ని నిర్ణీత ప్రదేశాలలో అమర్చి, బుధవారం ఉదయం కల్లా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. 7 స్టాక్ పాయింట్లు, 83 వాటర్ పాయింట్లకు వచ్చే నీళ్లన్ని ఏ కంపెనీ వారు పంపిస్తున్న వాటి నీటి పరీక్షలు నిర్వహించి, శుద్ధమైన తాగునీరే భక్తులకు పంపిణీ విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి.సత్యకుమారి, పర్యవేక్షణ ఇంజనీర్ ఇంచార్జ్ ఏ.శ్రీనివాస్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి



**రెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో గల నాగులూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు యు టి ఎఫ్ ప్రత్యేకంగా రూపొందించిన స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రజానాయకుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, విద్యార్థుల్ని ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులే దేశ భవిష్యత్తు నిజాయితీ, క్రమశిక్షణ మీ చిరునామా కావాలని, విద్యార్థుల అకడమిక్ అభివృద్ధి కోసం రూపొందించిన ఈ మెటీరియల్ ఉపయోగించుకుని, పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని సూచిస్తూ ఈ పుస్తకం కేవలం మీ లక్ష్యాలకు, మీ కలలకు దారితీసే మార్గదర్శి అని నాగేశ్వరరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవంను పురస్కరించుకుని అవినీతి వివిధ రూపాలపై అవగాహన కల్పించారు. కేవలం డబ్బు తీసుకోవడం కాదు అన్యాయం చేయడం, పనుల్లో జాప్యం చేయడం, అబద్ధం చెప్పడం, బాధ్యత లేకుండా వ్యవహరించడం, అతి ఆశపడడం, ఈ చర్యలన్నీ కూడా అవినీతిగా పరిగణించాలన్నారు. సమాజం మారాలంటే ముందుగా మనలో మార్పు రావాలి, అవినీతి లేని భవిష్యత్తు కోసం నైతిక విలువలు, నిజాయితీ, క్రమశిక్షణ వంటి లక్షణాలను విద్యార్థులు ఇప్పటినుండే అలవరుచుకోవాలి అని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి నైతికతతో జీవించాలి, బాధ్యతాయుతంగా వ్యవహరించాలి, అన్యాయాన్ని ధైర్యంగా ఎదిరించాలి, గురువులను, పెద్దలను గౌరవించాలి అని చెప్పి, ఈ విలువలే మీ చదువుకు దిశానిర్దేశం చేస్తాయి. భవిష్యత్తులో మీరు ఏ రంగంలో ఉన్నా సమాజానికి ఆదర్శంగా నిలవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు, యుటిఎఫ్ అధ్యక్షులు ప్రకాష్, సోమేశ్వరరావు, రెడ్డిగూడెం సొసైటీ అధ్యక్షులు ఉయ్యూరు సుబ్బారెడ్డి,, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దివ్యాంగులను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్న కూటమి ప్రభుత్వం





### ఇంద్రధనుస్సు పేరుతో ఏడు వరాలు ప్రకటించిన సీఎం చంద్రబాబు

### ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్

**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** దివ్యాంగులను అన్ని రంగాల్లో కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని, ఇటీవల సీఎం చంద్రబాబు విభిన్న ప్రతిభావంతులకు ఇంద్రధనుస్సు పేరుతో ఏడు వరాలు ప్రకటించారని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వికలాంగుల పోరాట సమితి (వి హెచ్ పి ఎస్.), ది అక్షర వికలాంగుల సేవా సంఘం ఆధ్వర్యంలో పవిత్ర సంగమం రోడ్, రింగ్ సెంటర్, ఇబ్రహీంపట్నంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. ముందుగా దివ్యంగుల మధ్యన కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ శారీరకంగా, మానసికంగా, కొన్ని పరిమితులు ఎదుర్కొంటున్న దివ్యంగుల ప్రతిభ, పట్టుదల, నిబద్ధత మాత్రం అసాధారణంగా ఉంటుందన్నారు. వారు సాధించిన విజయాలు ప్రపంచానికి స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. వారిని ప్రోత్సహించడం మనందరి బాధ్యతన్నారు. విభిన్న ప్రతిభావంతుల అభివృద్ధి, సంక్షేమం, రాజకీయ ఎదుగుదలను దృష్టిలో పెట్టుకుని సీఎం చంద్రబాబు ఏడు వరాలు ప్రకటించారన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం, స్థానిక సంస్థల్లో, కార్పొరేషన్స్- పబ్లిక్ సెక్టార్ ఎంటర్ప్రైజెస్లో కనీసం ఒక దివ్యాంగ ప్రతినిధి నామినేట్, ఆర్థిక సబ్సిడీ పథకాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీల తరహాలోనే దివ్యాంగులకు వర్తింపు, శాప్ ద్వారా అన్ని క్రీడా కార్యక్రమాలు, టాలెంట్ డెవలప్మెంట్ స్కీములు దివ్యాంగులకు అందుబాటులో ఉండేలా చర్యలు, బహుళ అంతస్తులు కలిగిన ప్రభుత్వ హౌసింగ్ ప్రాజెక్టుల్లో దివ్యాంగులకు గ్రౌండ్ ఫ్లోర్లో కేటాయింపు, బాపట్లలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కాలేజ్తో పాటు వినికిడి లోపం ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేక డిగ్రీ కాలేజీ ఏర్పాటు, రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీలు, హాస్టల్స్లో చదివే దివ్యాంగ విద్యార్థులకు అదే చోట సామాజిక భద్రతా పెన్షన్ పంపిణీ, ప్రజా రాజధాని అమరావతిలో దివ్యాంగ్ భవన్ నిర్మిస్తామని సీఎం ప్రకటించారన్నారు.

కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు అన్ని విధాలా అండగా నిలిచిందన్నారు. దివ్యాంగులకు మొదటిసారి రూ.30 పింఛను ఇచ్చింది అన్న ఎన్టీఆర్ అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత దివ్యాంగ పింఛన్ను రూ.6,000 చేశారన్నారు. తీవ్ర వైకల్యం ఉంటే రూ.15,000 వరకు పింఛన్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. దేశంలో మరే రాష్ట్రంలోనూ విభిన్న ప్రతిభావంతులకు ఇంత పెద్ద మొత్తంలో పింఛను ఇవ్వడం లేదన్నారు. ఇది దివ్యంగులపై కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. దివ్యాంగులకు మోటార్ వాహనాలను, ట్రై సైకిళ్లు, వినికిడి పరికరాలు, వీల్ చైర్లు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం అన్న వితరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# కొండపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు

**కొండపల్లి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఏఐసిసి అగ్రనేత, త్యాగశీలి సోనియాగాంధీ కి 79వ జన్మదినము సందర్భంగా స్థానిక నాయకులతో కలసి కేక్ కట్ చేసిన ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ప్రధానమంత్రి నే త్యాగం చేసిన గొప్ప నాయకురాలు సోనియాగాంధీతల్లిలాంటి అత్త ఇందిరాగాంధీ హత్య గావించబడిన, భర్త రాజీవ్ గాంధీ చిన్న వయసులోనే తమిళ తీవ్రవాదులు (ఎల్.టి.టి.ఈ) చేసిన మానవ బాంబు దాడిలో మరణించినా కూడా,భారతదేశం కోసం, కుటుంబం నమ్మిన సిద్ధంతాల కోసం ఆత్మస్థైర్యం తో నిలబడి న ధీరవనిత సోనియాగాంధీ అనతికాలంలోనే భారత రాజకీయాల్లో అత్యంత ప్రభావవంతమైన శక్తిగా ఎదిగారు. 2012 సం లో ప్రఖ్యాత ఫోర్బ్స్ అమెరికన్ పత్రిక ఫర్ బెస్ ఒక నివేదిక లో ప్రపంచలో అత్యంత శక్తి వంతమైన మహిళగా సోనియా గాంధీ నిలిచారుఈ సందర్బంగా బొర్రా కిరణ్ మాట్లాడుతూ,రాజీవ్ మరణానంతరం మాజీ ఏ ఐ సి సి అధ్యక్షురాలు, రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీ భారత రాజకీయాల్లోకి అడుగుపెట్టి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా అత్యధిక కాలం పనిచేసిన వ్యక్తిగా ఆమె రికార్డు సృష్టించారు. 1998లో పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన ఆమె తన నాయకత్వ పటిమతో పార్టీకి కొత్త ఊపిరి పోశారు. ఆమె సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ వరుసగా రెండుసార్లు (2004, 2009) కేంద్రంలో అధికారాన్ని కైవసం చేసుకుంది. ప్రధాని పీఠం ఆహ్వానించినా అధికార కాంక్షని పక్కనపెట్టి సమర్థులు అయిన మన్మోహన్ సింగ్ ని ప్రధాని ని చేసారు. ఒకానొక దశలో దేశంలోని 16 రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడటంలో ఆమె కీలక పాత్ర పోషించారు. సోనియా గాంధీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, మీ సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ తిరిగి అత్యున్నత శక్తిగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అని బొర్రా కిరణ్ అన్నారు ఈ కార్యక్రమం లో అక్కల ప్రసాద్, రాగాల రాము, చెరుకు ఆనందరావు, పోతురాజు థామస్ పాల్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.



# కూటమి పాలనలో గ్రామాలలో మెరుగైన సౌకర్యాలు





**తోట్లవల్లూరు మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వ పాలనలో గ్రామాలలో మెరుగైన వసతులను సమకూర్చుకోగలుగుతున్నామని ఆ గ్రామ సర్పంచ్ మూడే శివశంకరరావు పేర్కొన్నారు. గ్రామంలోని ఎస్సీ కాలనీ వద్ద మండల పరిషత్ నిధులు మూడు లక్షల రూపాయల వ్యయంతో మురుగునీటిపారుదల సౌకర్యం కోసం నిర్మించనున్న డ్రైనేజీ నిర్మాణ పనులకు మంగళవారం ఆయన పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ల సారథ్యంలో స్థానిక శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా చొరవతో నిధులు మంజూరు అవుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికే గ్రామంలో గత 18 నెలల కాలంలో పలు సిసి రోడ్లను నిర్మించామని, త్వరలో మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి నిధుల మంజూరు కోసం ఎదురుచూస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏఈ సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి దోనే రమాదేవి, పిఎసిఎస్ అధ్యక్షులు నిమ్మగడ్డ వెంకటరత్నం చౌదరి, మాజీ సర్పంచ్ నిమ్మగడ్డ సీతారాంబాబు, పాల కేంద్రం అధ్యక్షులు వసంతకుమార్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శీలం మధుబాబు, వర్రే చిట్టిబాబు, పెనుమాక వెంకటేశ్వరరావు, పెనుమాక నాగరాజు, ప్రతిపాటి నాగేశ్వరావు, దారం నాగరాజు, కాంట్రాక్టర్ నారాయణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ నాగరాజా, మధులత, వెంకటేశ్వరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## సమన్వయంతోనే సమస్యల పరిష్కారం

### ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి.కొండూరు మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశపు మందిరం లో జి.కొండూరు మండల ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు పాల్గొని గతంలో చేసిన పనుల పై సమీక్షా నిర్వహించారు. ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ మాట్లాడుతూ గతంలో చేసిన పనులకుగాను మండల పరిషత్ నిధులు 32 లక్షలు మంజూరు చెయ్యడం జరిగింది. గ్రామాల్లోన్ని సమస్యలను మా దృష్టికి తీసుకొస్తే నిధులు కేటాఇస్తామని తెలిపారు. అధికారులు,ప్రజా ప్రతినిధులు సమన్వయంతో సమస్యలు పరిష్కారానికి కృషి చెయ్యాలని తెలిపారుఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ నాయక్, ఏఎంసి చైర్మన్ నవ్య శ్రీ, ఎమ్మార్వో చాట్ల వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ పుప్పాల సుబ్బారావు, మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్సులు పాల్గొన్నారు.

## నగర పరిశుభ్రతకు పారిశుధ్య కార్మికులు వెన్నుముక లాంటి వారు



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగర పరిశుభ్రతకు పారిశుధ్య కార్మికులు వెన్నుముక లాంటి వారని విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల తమ చాంబర్లో పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ నగర పరిశుభ్రతకు ప్రధాన కారణమైన పారిశుద్ధ్య కార్మికులను స్వచ్ఛ సర్వేక్షన్ 2024 లో, సూపర్ స్వచ్ఛ లీగ్ అవార్డ్ వచ్చిన శుభ సందర్భంలో అందుకు ముఖ్య కారకులైన పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాలను బహుకరించారని తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో గల పారిశుద్ధ్య కార్మికులందరికీ వస్త్రాలను అందేటట్టు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అర్జునరావు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ బాబు శ్రీనివాస్, డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

## లాభసాటి పాడి పశువుల పెంపకంపై శిక్షణ



**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లి గ్రామంలో మంగళవారం పశుసంవర్ధక శాఖ విజయవాడ డివిజన్ ఆధ్వర్యంలో జాతీయ లైవ్ స్టాక్ మిషన్ లాభసాటి పాడి పశువుల పెంపకం పై మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఎన్టీఆర్ నాజిల్లా సంయుక్త సంచాలకులు డా. యమ్. హనుమంతరావు మాట్లాడుతూ పాడు పశువుల పెంపకం పై వివిధ అంశాలమీద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విజయవాడ డివిజన్ డి.డి డా. చంద్ర శేఖర్, ఏడి డా. సునందా, నున్న ఏడి డా. రాజశేఖర్ స్థానిక గొల్లపూడి డా. పంకజ్ పటేల్,పటమట డాక్టర్ కె వి రామకృష్ణ, గూడవల్లి డా. ప్రసన్న లక్ష్మీ,నిడమానూరు డా. కె. సతీష్ కుమార్ రైతులకు పశువుల పెంపకంలో మెలుకువలు గూర్చి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 30 మంది రైతులు,కొత్తూరు తాడేపల్లి వెంకట రమణారావు, ఇస్సాకు, నాగేంద్ర,గోపీ, ప్రభంజన్,శ్రీకాంత్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాల ఉత్పత్తిదారులకు రూ.2,52 లక్షలు బోనస్



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** ఘంటశాల పాల ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సహకార సంఘం నకు 1.8.2025 నుండి 30.11.2025 వరకు పాలు పోసిన పాల ఉత్పత్తి దారులకు 1 రూ కి 0.10 పై చొప్పున 152 మందికి రూ 2,52,680. లను సంఘ అధ్యక్షులు గొర్రెపాటి సురేష్ పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో పాల ఉత్పత్తి దారులు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు. చల్లపల్లి బి ఎం సి పరిదిలో అత్యధిక పాల సేకరణ చేసిన సంఘంగా ఘంటశాలను నిలిచినందుకు పాల ఉత్పత్తి దారులకు గొర్రెపాటి సురేష్ శుభాకాంక్షలు తెలిపారు.



### సిఐటియు మహాసభల గోడ పత్రిక ఆవిష్కరణ

**మొవ్వ మేజర్ న్యూస్:** సిఐటియుఅఖిలభారత మహాసభలు డిసెంబర్ 31 నుంచి 2026 జనవరి 2 వరకు విశాఖపట్నంలో నిర్వహించే మహాసభలు విజయవంతం చేయాలని మంగళవారం మండల కేంద్రమైన మొవ్వ పంచాయతీ కార్యాలయం వద్ద గోడ పత్రికలుఆవిష్కరించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సిఐటియుజిల్లా వైస్ ప్రెసిడెంట్ ఒడుగు గంగాధర వరప్రసాద్, మండల సిఐటియు కన్వీనర్, గ్రామపంచాయతీ వర్కస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు జిల్లా అధ్యక్షులు కొడాలి శ్రీనివాసరావు, సిఐటియు మండల నాయకులు చిగురుపల్లి సుబ్రహ్మణ్యం, కాటా ముఠా వర్కర్స్ ప్రెసిడెంట్ శీలం కాటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు, ఆటో వర్కర్స్ సీనియర్ నాయకులు రవి, వెంకట్, శాఖ కార్మికులు దేగల నాగరాజు, పాములు, యడ్లపల్లి ఎల్లమ్మ, ప్లాట్ రిక్షా కార్మికులు వాసు తదితరులు పాల్గొన్నారు.

### నాగమణి పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వెంట్రప్రగడ గ్రామ శివారు పులవర్తివాని గూడెంలో మట్టా నాగమణి మరణించగా పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆమె పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగమణి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చలసాని రమేష్ చౌదరి (చంటి), స్థానిక పిఎసిఎస్ అధ్యక్షులు కూచిపూడి వెంకట సుబ్బారావు లతోపాటు పలువురు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### పద్మావతి చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యేలు

**పెదపారుపూడి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని భూషణగుళ్ళ గ్రామంలో జరిగిన వీరమాచినేని పద్మావతి పెదకర్మ కార్యక్రమంలో పలువురు శాసనసభ్యులు పాల్గొన్నారు. స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా తో పాటు గుడివాడ, తాడికొండ శాసనసభ్యులు వెనిగండ్ల రాము, తెనాలి శ్రావణ్ కుమార్, శాసనమండలి మాజీసభ్యులు యలమంచిలి బాబు రాజేంద్రప్రసాద్, రాష్ట్ర గౌడ సంక్షేమ - అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, కుమ్మరి, శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్, వడ్డెర సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వర్ తదితరులు పాల్గొని పద్మావతి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

### శ్రీకొండలమ్మ ఆలయ హుండీ ఆదాయం

**రు.16లక్షల 58వేలు925 మి.గ్రా. బంగారం, 125 గ్రా. వెండి**



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్:** మండలంలోని వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలోని హుండీలను మంగళవారం ఉదయం 9.00 గం లకు అరుణ, కార్యనిర్వహణాధికారి, గ్రేడ్-1, భోగిరెడ్డిపల్లి గ్రూప్, మచిలీపట్నం వారి పర్యవేక్షణలో శ్రీ అమ్మ వారి దేవస్థానం చైర్మన్ ఈడే మోహన్, ధర్మకర్తల మండలి సభ్యులు తూము రాజ్యలక్ష్మీ, ముంగం ఆంజనేయులు, నూతలపాటి లక్ష్మి పావని, దేవస్థానశీ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు, వడ్లమన్నాడు ఇండియన్ బ్యాంక్ సిబ్బంది సమక్షమున తెరిచి లెక్కించగా మొత్తం 45 రోజులకు గాను నోట్లు ద్వారా రూ. 14,71,730/-లు, చిల్లర ద్వారా రూ. 1,86,345/-లు వెరసి మొత్తము రూ. 16,58,075/-లు, అమ్మవారికి బంగారం అక్షరాల 920 మిల్లీ.గ్రాములు, వెండి 125 గ్రాములు వచ్చియున్నది. సదరు హుండీ లెక్కింపు కార్యక్రమములో దేవస్థానము సిబ్బంది, మచిలీపట్నం, వుయ్యూరు సేవా సమితి వారు, వేమవరం గ్రామస్తులు, భక్తులు తదితరలు పాల్గొన్నా రని ఈఓ ఆకుల కొండలరావు తెలిపారు.

# పాములపాడు వంతెన తాత్కాలిక మరమ్మతులకు శ్రీకారం





**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పాములపాడు గ్రామం వద్ద దోసపాడు ఛానల్ పై గల వంతెన కూలిపోవడంతో ప్రత్యామ్నాయంగా తాత్కాలిక ఏర్పాట్లకు మంగళవారం శ్రీకారం చుట్టారు. బ్రిటిష్ కాలంలో 1935వ సంవత్సరంలో నిర్మించిన ఈ వంతెన మధ్యలో కూలిపోవడంతో ఆస్థానంలో తాత్కాలికంగా తూములను ఏర్పాటు చేసి రాకపోకలను పునరుద్ధరించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. గత నెల 15వ తేదీన ఈ వంతెన కూలిపోగా అప్పటినుండి పలు గ్రామాల ప్రజలకు రాకపోకలు నిలిచిపోయాయి. స్థానిక ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా దీనిపై స్పందించి వెంటనే జిల్లా కలెక్టర్, ఇతర అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లగా కలెక్టర్ స్పందించి తాత్కాలికంగా రవాణా సౌకర్యం కల్పించేందుకు ఏర్పాటు చేశారు. దీనితో ఎమ్మెల్యే కుమార్ రాజా మంగళవారం ఈ పనులను ప్రారంభించారు. బుధవారం సాయంత్రానికి ఈ పనులు పూర్తిచేసేలాగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అయితే తాత్కాలికంగా చేపట్టిన ఏర్పాటు ద్వారా ద్విచక్ర వాహనాలు, ఆటోలు, పాదచారులు మాత్రమే ఈ వంతెన పై వెళ్లేందుకు అవకాశం ఉంటుందని, ఇతర వాహనాలు నడిచేందుకు అవకాశం ఉండదని ఈ సందర్భంగా అధికారులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా స్థానిక శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ ఈ వంతెన స్థానంలో నూతన వంతెన నిర్మాణానికి ఐదు కోట్ల రూపాయల అంచనాలతో ప్రభుత్వానికి నివేదిక అందించామని, త్వరలో నిధులు మంజూరు చేయించి శంకుస్థాపన చేస్తామని తెలిపారు. గత ఐదు సంవత్సరాల కాలంలో ఇటువంటి శిధిలావస్థకు చేరిన వంతెనలను పట్టించుకోకుండా గాలికి వదిలేసి ప్రస్తుతం తమ ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమం చేపట్టడం విచారకరమని పేర్కొన్నారు. గత 18 నెలల కాలంలోనే గ్రామాల్లో తాము ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టామని, అలాగే ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం తాత్కాలిక రహదారిని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇదే మండలంలో ఈదులమద్దాలి వద్ద గల వంతెనకు కూడా ఐదు కోట్ల రూపాయల తో ప్రతిపాదనలో పంపామని, అలాగే మండలంలో మరో మూడు వంతెనలు శిథిలావస్థకు చేరగా వాటికి సంబంధించి కూడా ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. నియోజకవర్గంలో పురాతన వంతెనలు దాదాపు 13 శిథిలావస్థకు చేరాయని, వాటి స్థానంలో నూతన వంతెనల నిర్మాణానికి అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామన్నారు. రానున్న కాలంలో ఈ వంతెనలను పూర్తి చేస్తామని తెలిపారు. గత ఐదు సంవత్సరాలలో ఎటువంటి అభివృద్ధి పనులను పట్టించుకోకపోగా ప్రస్తుతం తమపై బురద చల్లే కార్యక్రమాన్ని చేపట్టడం మాజీ శాసనసభ్యునికి తగదని హితవు పలికారు. ప్రజలు తమను గెలిపించడం ద్వారా అభివృద్ధిని కోరుకుంటున్నారని వారి ఆశలకు అనుగుణంగా తాము పనిచేస్తూ నియోజకవర్గంలో అభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు. ఇప్పటికైనా విషయాన్ని గమనించి అందుకు అనుకూలంగా ప్రజల మనోభీష్టానికి అనుగుణంగా నడుచుకోవాలని లేకుంటే ప్రజలు మరోసారి కూడా బుద్ధి చెప్తారని ఎమ్మెల్యే కుమార్ రాజా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చలసాని రమేష్ చౌదరి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులతో పాటు అధికారులు పాల్గొన్నారు.

### పోలియో నిర్మూలనకు కృషి చేయండి

**వైద్యాధికారి డాక్టర్ రాజేశ్వరి**



**మొవ్వ మేజర్ న్యూస్:** పోలియో నిర్మూలనకు సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికా రి డాక్టర్ సిహెచ్. రాజేశ్వరి సూచించారు. మండల కేంద్రమైన మొవ్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం కార్యక్రమం విజయవంతం పై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేశ్వరి మాట్లాడుతూ ఈనెల 21వతేది ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా మొవ్వ పి. హెచ్.సి. పరిధిలోని తొమ్మిది సచివాలయాలలో 0 నుంచి 5 సంవత్సరాల్లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి పోలియోను నిర్మూలనకు కృషి చేయాలన్నారు. అలాగే కూచిపూడి, మొవ్వ బస్టాండ్ లలో సిబ్బంది బస్సులలో ప్రయాణించే చిన్నారులకు చుక్కలు వేయాలని ఆదేశించారు. 22, 23 తేది లలో ప్రతిఇంటిని సందర్శించి 0-5 సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసి లక్ష్యాన్ని అధిగమించాలని ఆదేశించారు. ఆమెతో పాటు ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ డి. శ్రీలక్ష్మి, సూపర్వైజర్ బి. విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### నిమ్మకూరు పీహెచ్‌సిని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ



**పామర్రు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నిమ్మకూరులో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి. యుగంధర్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం రికార్డులను ఆయన పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలోని అన్ని విభాగాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. ఆ సమయంలో అక్కడ ఉన్న రోగులతో కూడా ఆయన మాట్లాడి వారికి అందుతున్న సేవలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న గర్భిణీ స్త్రీని స్వయంగా పరీక్షించి అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో విధులు నిర్వహించి మెరుగైన సేవలు అందించడం ద్వారా ఆరోగ్య కేంద్రానికి మంచి పేరు తీసుకురావాలని డాక్టర్ యురేందర్ సిబ్బందిని కోరారు. సిబ్బంది ఎవరికి కేటాయించిన విధులను వారు సక్రమంగా నిర్వహించి ఆసుపత్రికి వచ్చే రోగుల మన్ననలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ కె.చరణ్ తేజ, ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# డిగ్రీలు చదివి వాలంటీర్ ఉద్యోగాలా? ఇక చెల్లదు!



**పామర్రు మేజర్ న్యూస్ :** డిగ్రీలు, ఇంజనీరింగ్ చదివిన యువతకు గత ఐదేళ్లలో చేపల దుకాణాలు, మద్యం దుకాణాలలో మూతలు తీసే ఉద్యోగాలు, వాలంటీర్లుగా పనిచేసే అవకాశాలు మాత్రమే దొరికాయని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఎద్దేవా చేశారు. దీనిపై ప్రజల్లో ఉన్న ఆవేదనను ఎమ్మెల్యే ప్రస్తావించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో యువత భవిష్యత్తుకు గ్యారెంటీ లభిస్తోందన్నారు. గ్రామాలలో రోడ్లు, డ్రైన్లు, విద్యుత్తు, తాగునీరు వంటి మౌలిక వసతులు కల్పించడంతో పాటు, ఎన్టీఆర్ భరోసా, తల్లికి వందనం, స్త్రీ శక్తి పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్న క్యాంటీన్, అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు సంవత్సరానికి 20 వేల రూపాయల వంటివంటి అద్భుతమైన పథకాలు అందిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చదువుకున్న యువతకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ప్రతి నియోజకవర్గంలోనూ ఎంఎస్ఎమ్ఈ పార్కులు ఏర్పాటు చేయడంతో పాటు రాష్ట్రానికి పలు సంస్థలను తీసుకువచ్చి నెలకొల్పుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న పలు రంగాలలో చదువుకున్న యువతకు శిక్షణ ఇచ్చి జాబ్ మేళాలు నిర్వహించడం ద్వారా ఉద్యోగాలకు అవకాశాలను కల్పిస్తున్నట్లు చెప్పారు. అంతేకాక ప్రధానంగా పెండింగ్‌లో ఉన్న మెడికల్ కాలేజీలను పబ్లిక్ - ప్రైవేట్ పార్ట్నర్ షిప్ (పిపిపి) విధానం ద్వారా వేగంగా పూర్తి చేసి, సీట్లను పెంచుతూ, రాష్ట్రంలో వైద్య విద్యను బలోపేతం చేస్తున్నారని, ఇదే కూటమి ప్రభుత్వం యొక్క నిజమైన పాలన అని ఎమ్మెల్యే కుమార్ రాజా పేర్కొన్నారు.

# ఆర్థిక అంశాలపై అవగాహన పెంచుకోవాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** భారత దేశం ప్రపంచంలో నాల్గవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ గా ఎదుగుతున్న తరుణంలో విద్యార్థులు, యువత ఆర్థిక సంస్థల గురించి పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవడం అవసరమని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ ఉద్బోధించారు. అంతర్జాతీయ సహకార సంవత్సరం పురస్కరించుకుని మంగళవారం విశ్వవిద్యాలయ కామర్స్, మేనేజ్మెంట్ విభాగం, ది విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యములో అల్లూరి సీతారామరాజు ఆడిటోరియం లో నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎన్నో దేశాల ఆర్థిక వ్యవస్థ లు మన కళ్ళ ముందే కుప్పకూలిపోతున్నా, మన దేశం బలంగా నిలబడుతున్న దశలో యువత సహకార రంగం లో భాగస్వామ్యం కావలసిన అవసరం ఉందన్నారు. ది విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ అధ్యక్షులు జే వి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ 111 సంవత్సరాల చరిత్ర కలిగి 58 శాఖలతో బ్యాంక్ సేవలందిస్తోందన్నారు. ఎనిమిది వేల ఒక వంద కోట్ల టర్నోవర్ తో లక్షా పదిహేనువేల మంది సభ్యులతో బ్యాంకు ముందుకెళుతోందన్నారు. కామర్స్, మేనేజ్మెంట్ విభాగం అధిపతి డా ఎం శ్రావణి అధ్యక్షతన జరిగిన సదస్సుల్లో ది విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామకృష్ణారావు, డైరెక్టర్ ఆచార్య అంజయ్యా, కృష్ణా విశ్వవిద్యాలయం రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు ప్రసంగించారు. బ్యాంక్ డైరెక్టర్ కోటేశ్వర రావు వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ సహకార సంవత్సరం పురస్కరించుకుని లోగో ఆవిష్కరించారు.

## సమస్యలపై విద్యాశాఖాధికారికి యూటీఎఫ్ వినతి పత్రం



**రెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** మండలంలో ఉపాధ్యాయుల యొక్క పలు రకాల సమస్యలను, యూటీఎఫ్ రెడ్డిగూడెం మండల శాఖ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖాధికారి- 1 పీవీ నరసింహారావు, మండల విద్యా శాఖాధికారి-2 పజ్జూరి రమేష్ కు వినతి పత్రం ఎంఈఓ ఆఫీస్‌లో అందజేయడం జరిగినది. డీఎస్సీ 2025 ఉపాధ్యాయుల జీతాలు త్వరగా చెల్లించాలని,ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ స్కీమ్ బిల్లులు సకాలంలో చేయాలని, ప్రొసీడింగ్స్ ను ఉపాధ్యాయులకు అందించాలని,ప్రతి నెల యూనియన్ కో ఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేయాలని,మండల విద్యాశాఖాధికారి వారానికి మూడు రోజులు కార్యాలయంలో ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండాలని పలు రకాల సమస్యలను గురించి తెలియ చేయడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి. భవాని, మండల గౌరవ అధ్యక్షులు వల్లెపు శ్రీనివాసరావు,అధ్యక్షులు నాగలక్ష్మి, ప్రధాన కార్యదర్శి డి.ప్రకాష్,సహ అధ్యక్షులు డి. విజయ లక్ష్మి, డి. సర్దార్ నాయక్,జిల్లా కౌన్సిలర్ కె.శంకరరావు,కార్యదర్శులు డి.శైలశ్రీ, హసీనా, కె.సతీష్,కోశాధికారి కట్టా విజయ్ కుమార్,హెచ్.లక్ష్మీ పాల్గొన్నారు.

## విద్యతోపాటు కూచిపూడి నృత్యం



**మొవ్వ మేజర్ న్యూస్ :** శ్రీ సిద్ధేంద్ర జిల్లా పరిషత్ ప్రాచ్యోన్నత పాఠశాల విద్యార్థులకు విద్యతో పాటు కూచిపూడి నృత్యంను 6 నుంచి 9వ తరగతి చదువుతున్న 40 మంది విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమ్మిరెడ్డి అనుపల్లవి భువనేశ్వరి ప్రోత్సాహించి నేర్పించడం జరుగుతుంది. చదువుతోపాటు కళల పట్ల కూడా అభిరుచిని పెంపొందించాలని సత్సంకల్పంతో వీరికి నేర్పించడం జరుగుతున్నదని పాఠశాలప్రధానోపాధ్యాయులు అనుపల్లవి తెలిపారు.కూచిపూడి నృత్య కళను ప్రోత్సహించాలని ఉద్దేశంతో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్ డాక్టర్ ఎం శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా. రవి బాలకృష్ణ సహకారంతో విద్యార్థులకు కూచిపూడి నృత్యాన్ని నేర్పించడానికి అంగీకరించినచడంతో వారికి పాఠశాల యాజమాన్యం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది.

## స్టడీ మెటీరియల్ అందజేత



**మొవ్వ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చినముత్తేవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆ గ్రామానికి చెందిన దేవన బోయిన సత్యవతి జ్ఞాపకార్థం వారి కుమారుడు కోడలు దేవనబోయిన శ్రీనివాసరావు, సుభాషిణి ఆర్థిక సౌజన్యం తో స్టడీ మెటీరియల్ను 24 మంది విద్యార్థులకు ఉచితంగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పామర్తి శ్రీనివాసరావు, మండల యూటీఎఫ్ గౌరవాధ్యక్షులు కనగాల బ్రహ్మం, ఆడిటర్ పాగోలు రమేష్, ప్రధాన కార్యదర్శి మత్తి రత్నగిరి, మండల సభ్యులు కె.గోపాలకృష్ణ, మద్ది రాఘవేంద్రరావు, నాగమల్లేశ్వరరావు, శ్రీనివారావు, లంకేశ్వరరావు పాల్గొన్నారు.

## కరాటే పోటీలలో ఏఎన్ఎం పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**పామర్రు మేజర్ న్యూస్ :** పామర్రు లోని ఏఎన్ఎం పాఠశాలకు చెందిన విద్యార్థులు 23వ జాతీయ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభను కనపరచి పలు పతకాలను కైవసం చేసుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎ.పూర్ణచంద్రారెడ్డి తెలిపారు. గుంటూరులోని ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన ఈ పోటీలలో అండర్ - 14 కాటా విభాగంలో డి.వి. కార్తీక్, సిహెచ్.త్రినాగ షణ్ముఖ్, పి.మణికంఠ లు ప్రథమ స్థానంలో నుంచి బంగారు పతకాన్ని సాధించినట్లు చెప్పారు. అంతేగాక మరో ఆరుగురు విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచి వెండి పతకాలను, మరో ముగ్గురు విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని గెలుచుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజేతలైన విద్యార్థిని విద్యార్థులను, వారికి శిక్షణ అందించిన కరాటే శిక్షకులు వి.వి.ఎస్.రామకృష్ణ లను ప్రిన్సిపాల్ పూర్ణచంద్రారెడ్డి తో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## రక్తదానం అవయవదానంపై అవగాహన

**ఘంటసాల, మేజర్ న్యూస్ :** ఆచార్య ఎన్ జి రంగ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాల బాపట్ల వారు జాతియ సేవ పథకంలో ( ఎన్ఎస్ఎస్) లో బాగంగా ఘంటసాల ప్రాథమిక అరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రభుత్వ వైద్యులు ప్రమోద్, రేపల్లె నుండి సంజీవని ఎమర్జెన్సీ, స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు డా. ఎస్.చలపతి, వారి సిబ్బంది సోని, శ్రవణ్ హాజరయ్యారు. వైద్యులు మాట్లాడుతూ రక్తదానం, అవయవ దానం యొక్క ప్రాముఖ్యతను గ్రామస్థులకు వివరించారు. గ్రామస్థులకు ఉచితంగా బిపి, షుగర్, టెస్టులను చేసి మందులను అందించారు. ముఖ్య అతిథులుగా జిల్లా మాజీ వైస్ చైర్మన్ జి.వెంకట రామకృష్ణ, గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, డా. సి.సంధ్యారాణి,డా.జి.విజయ్ కుమార్,డా. ఏ జి.సువర్ణలత విచ్చేశారు..

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుక

### క్రైస్తవం మతం కాదు మోక్షానికి మార్గం : పాస్టర్ బెంజిమెన్ శాస్త్రి



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** క్రైస్తవం మతం కాదని మోక్షానికి మార్గమని హైదరాబాద్కు చెందిన పాస్టర్ బెంజిమెన్ శాస్త్రి అన్నారు. మండల కేంద్రమైన ఘంటసాల గిల్గాలు మినిస్ట్రీస్ వారి 68వ వార్షిక క్రైస్తవ ఉజ్జీవ మహాసభల ముగింపు సందర్భంగా సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బెంజిమెన్ శాస్త్రి మాట్లాడుతూ యేసుక్రీస్తు అందరికి ప్రభువని, పాపులను రక్షించడానికే యేసుక్రీస్తు లోకానికి వచ్చారన్నారు. క్రైస్తవ్యం మతము కాదని మోక్షానికి మార్గమన్నారు. ప్రతి ఒక్కరూ యేసుక్రీస్తును తెలుసుకుని ఆయన అడుగుజాడల్లో నడిచి మోక్షాన్ని పొందాలని తెలియజేశారు. చిన్నారులు చేసిన నృత్యాలు, క్యాండిల్ సర్వీస్ చేయడంతో పాటు దైవజనురాలు కావూరి దేవమణి ధనరాజు, పాస్టర్లు కె.దైవ ప్రకాష్ బాబులతో కలసి బెంజిమెన్ శాస్త్రి కేక్ కటింగ్ చేసి ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పాస్టర్లు కె.దానియేలు రాజు, నవీన్ బాబు, సతీష్ పాల్, హనోకు, పెద్దలు గొర్రెపాటి నరసింహారావు, చంటి బాబు, ప్రసాద్, మేరిమ్మ, ప్రమీల, జమున, ఘంటసాల, తాడేపల్లి, గోటకం, మల్లంపల్లి, బోళ్లపాడు పరిసర ప్రాంతాల నుంచి విశ్వాసులు పాల్గొనగా అందరికి ప్రేమ విందు ఏర్పాటు చేశారు.



## ఉరుసు నిర్వహణకు మౌలిక సదుపాయాల ఏర్పాటు

### కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు

**కొండపల్లి మేజర్ న్యూస్ :** కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని హజ్రత్ సయ్యద్ షా బుఖారి బాబా ఉరుసు మహోత్సవాలు డిసెంబర్ 29,30,31 తేదీలలో జరగనున్నాయి. ఈ సందర్భంగా మంగళవారం నాడు దర్గా ప్రాంగణాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు. ఉరుసు నిర్వహణ కమిటీ సభ్యులు అల్తాఫ్ బాబా కావలసిన మౌలిక సదుపాయాలు గురించి చైర్మన్కు వివరించారు. దర్గాకు వెళ్లే ప్రధాన రహదారి అస్తవ్యస్తంగా ఉందని, దర్గా పరిసర ప్రాంతాలు అంతా పిచ్చి మొక్కలు ముళ్ళ కంపలతో నిండిపోయింది తెలిపారు. డ్రైనేజ్ సరిగా లేక నీరు రోడ్డు పైకి వస్తుంది అని తెలిపారు. ఉర్సు సమయంలో భక్తులకు ఇబ్బంది లేకుండా పారిశుధ్యం, మంచినీరు ఏర్పాటు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన చైర్మన్ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ సూచన మేరకు ఉరుసు మహోత్సవం నిర్వహణకు మున్సిపాలిటీ తరఫున సహకారం అందిస్తామని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలపకుండా అధికారులతో చర్చించి సౌకర్యాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అడప వెంకయ్య నాయుడు, కో ఆప్షన్ సభ్యులు షేక్ మహబూబ్ సుభాని, కమిషనర్ వెంకటరత్నం, ఏఈ మౌన్మి గనియా, పులి దాసు, కొత్తపల్లి ప్రకాష్,దర్గా ముజావర్లు పాల్గొన్నారు

## ప్రాథమిక సహకార పరపతి సంఘం ఆర్థిక సాయం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం నియోజకవర్గం వాడపాలెం గ్రామంలో కూటమి ప్రభుత్వంలో వాడపాలెం పిఎసిఎస్ చైర్మన్ గా నియమింపబడిన దారపురెడ్డి చంటి ఆధ్వర్యంలో పిఎసిఎస్ సభ్యురాలు అయిన అడపా వెంకట రమణమ్మ అకాల మరణానికి చింతిస్తూ, పిఎసిఎస్ నిబంధనల మేరకు సభ్యులు ఎవరైనా సభ్యత్వం కలిగి మరణిస్తే వారి కుటుంబానికి మట్టి ఖర్చుల నిమిత్తం 10వేల రూపాయల ప్రాథమిక సహకార పరపతి సంఘం నుండి ఆర్థిక సాయం అందించే నిబంధనలను అమలు చేస్తూ మచిలీపట్నం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కృష్ణాజిల్లా డిసిఎంఎస్ చైర్మన్ బండిరామకృష్ణ చేతుల మీదుగా వాడపాలెం పిఎసిఎస్ చైర్మన్ దారపురెడ్డి చంటి బాధిత కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గళ్లా తిమోతి నగర అధ్యక్షుడు గడ్డంరాజు మార్కెటింగ్ యాడ్ వైస్ చైర్మన్ చిల్లంకుర్తి పిచ్చేశ్వరరావు, సీతారామయ్య, ఘంటసాల బుజ్జి,మాదాసునాగరాజు, యానాదిరావు, జనసేన టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎరువులు అధిక రేట్లకు అమ్మితే చర్యలు తప్పవు



**మొవ్వ మేజర్ న్యూస్:** ఎరువులు, పురుగుమందులు అదిక రేట్లకు అమ్మితే చర్యలు తప్పవని మండల వ్యవసాయ శాఖాధికారి బి సురేష్ బాబు నాయక్ ఎరువుల డీలర్లను హెచ్చరించారు. మండలంలోని ఎరువుల డీలర్లకు రబి సీజన్లో ఎరువులు పంపిణీ పై మంగళవారం మొవ్వ వ్యవసాయ శాఖ కార్యాలయంలో పలు సూచనలు ఇచ్చారు. పంటలకు వినియోగించే యూరియాను అవసరమైన మేరకు మాత్రమే రైతులకు ఇవ్వాలని, ముఖ్యంగా మొక్కజొన్న, ఇతర పంటలకు అవసరమైతేనే తప్ప రైతులకు అమ్మకాలు చేయరాదని సూచించారు. డీలర్లు ఎవరైనా ఎమ్మార్పీ కంటే ఎక్కువ రేట్లు కానీ వేరే అవసరం లేని ఎరువులు లేదా పురుగు మందులు లూజ్ అమ్మకాలు చేయవద్దని, నిబంధనలు అతిక్రమించే వారిపై ఎరువులు చట్టం ప్రకారం తగిన చర్యలుతీసుకొంటామని హెచ్చరించారు.ఈ విషయంలో డీలర్లు నిబంధనలు తప్పక పాటించాలని ఏ.ఓ సురేష్ బాబు నాయక్ తెలిపారు. ఈసమావేశానికి ప్రైవేటు డీలర్లు, పిఎసిఎస్ కార్యదర్శులు పాల్గొన్నారు.

